క్లుప్తంగా

విద్యార్థుల పద్యార్చన



బాల్కొండ: ముప్కాల్‌లోని కృష్ణవేణి పాఠశాలలో సోమవారం విద్యార్థులతో 'అమ్మ- నాన్నా, గురువు శత పద్యార్చన' నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు గురువులు, తల్లిదండ్రులను పూజించాలన్నారు. పెద్దలను గౌరవించాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సంస్మరణ సభ



ఆర్మూర్: పట్టణంలో సోమవారం సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిరంతర విప్లవ శ్రామికుడు మల్లన్న సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాపంథా నాయకుడు ప్రభాకర్ మాట్లాడుతూ.. దోపిడీ లేని సమాజం కోసం కులం, మతం లేని రాజ్యం కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి మల్లన్న అన్నారు. నాయకులు దేవారం, రామకృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం దేగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని చందుశ్రీ రాష్ట్రస్థాయి అండర్-14 ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం మోహన్‌రావు తెలిపారు. ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లాలో ఈ నెల 20 నుంచి 22వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్థికసాయం అందజేత



మాక్లూర్: మండలంలోని బొర్గాం (కె) గ్రామానికి చెందిన వడ్ల లింగం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి సూచన మేరకు స్థానిక బీజేపీ నాయకులు రూ.11వేలు నగదుతో పాటు 50కిలోల బియ్యం అందజేశారు. మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నియామకం



రుద్రూర్: పోతంగల్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన పబ్బ శేఖర్‌ను నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ కోకన్వీనర్ గుత్ప భూపాల్‌రెడ్డి ఆయనకు నియామకపత్రాన్ని అందచేశారు. నాయకులు నాగం సాయిలు, కోమిరె సాయిలు, శివలింగ్ పటేల్ పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



ఎడపల్లి(బోధన్): మండలంలోని జాన్కంపేట్ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, టవల్స్, ఇతర వస్తువులు పంపిణీ చేశారు. నరేందర్, శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు అరుణశ్రీ, శ్రీకాంత్, సాదిక్, హనుమంత్‌రెడ్డి, నర్సింహరెడ్డి, శిరీష, కృష్ణవేణి, భవాని, ఇందిరా, సునీత, స్రవంతి, వసంత పాల్గొన్నారు.

అందుబాటులో జింక్ సల్ఫేట్

ఎడపల్లి: మండలంలోని జానకంపేట సొసైటీ, ఎడపల్లి సొసైటీలో జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉందని ఏఓ సిద్దిరామేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

- నెలకు రూ.15వేల జీవనభృతి ఇవ్వాలి
- పలు మండలాల్లో అధికారులకు వినతిపత్రాల అందజేత



పోతంగల్ తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆటో యూనియన్ సభ్యులు



బోధన్ ఆర్డీవో కార్యాలయ అధికారి విఠల్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

బోధన్‌టౌన్(బోధన్): రాష్ట్ర ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఆదుకోవాలని ఆటో యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం కల్పించడంతో తమకు ఉపాధి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు పట్టణంలో సోమవారం వారు ర్యాలీ నిర్వహించి, ఆర్డీవో కార్యాలయ అధికారి విఠల్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 15వేల జీవన భృతి కల్పించాలని, ఆర్టీఏ కార్యాలయంలో దళారీ వ్యవస్థను నియంత్రించాలని కోరారు. ఆటో డ్రైవర్లకు ఇళ్లు కేటాయించాలని, ఆటోబంధు పథకం ప్రవేశ పెట్టాలన్నారు. ఆటోలకు ఇన్సూరెన్స్ రేట్లను తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, భవన నిర్మాణ కార్మికులకు మాదిరిగా ఆటో డ్రైవర్లకు లేబర్ కార్డులు అందించాలన్నారు. యూనియన్ ప్రతినిధులు మహ్మద్ అయూబ్, మహ్మద్ రైస్‌ఖాన్, ముఖీమ్, జాకీర్, సాగర్ ఉన్నారు.

మోస్రాలో..

వర్ని(మోస్రా): మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆటోలు నడవడం లేదని, దీంతో కుటుంబం గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఆదుకోవాలని తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సాయిగౌడ్, షఫీబాబా, అహ్మద్, జలీల్, మసూద్, షరీఫ్, గోపి పాల్గొన్నారు.



మోస్రాలో రాస్తారోకో చేస్తున్న ఆటో డ్రైవర్లు

పోతంగల్‌లో..

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తహసీల్దార్ రమేష్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. తమను ప్రభుత్వం ఆదుకొని, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆటో యూనియన్ సభ్యులు శాంతీశ్వర్, రాజు, చంద్రశేఖర్, మైనుద్దీన్, ఇస్మాయిల్, శాదుల్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం



బోధన్‌లో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నెహ్రూనగర్‌లో..

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్‌టౌన్(బోధన్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిన ఆరు గ్యారంటీ పథకాలను, హామీలన్నింటిని అమలు చేసి తీరుతామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి సోమవారం బోధన్‌కు వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అలాగే రవి గార్డెన్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. అనంతరం పట్టణంలోని ఇరిగేషన్ గెస్ట్‌హౌస్‌లో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అన్ని రంగాలను నిర్వీర్యం చేశారన్నారు. విద్యా, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. రైతులు ముందుకు వచ్చి చెరుకు పండిస్తామంటే ఫ్యాక్టరీని నడింపించే విధంగా చర్యలు చేపడుతామన్నారు. ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విధంగా అన్ని ప్రభుత్వ శాఖలపై దృష్టి సారిస్తామన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నాయకులు ఈరవత్రి అనిల్, వినయ్‌రెడ్డి, తాహెర్‌బిన్ హందాన్, పాషా మోయినొద్దిన్, గంగాశంకర్, ఖలీం, హరికాంత్‌చారీ, నాగేశ్వర్‌రావ్, నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు శరత్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎడపల్లి(బోధన్): బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సోమవారం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, గజమాల, శాలువాలతో సన్మానించారు. నాయకులు పులి శ్రీనివాస్, ఆకుల మనోజ్, సర్పంచులు అమనుల్లాఖాన్, శ్రీలక్ష్మీ, రామ్‌గోపాల్, విజయ్‌కుమార్, బిల్లా రామ్మోహన్, రాధాకిషన్‌గౌడ్, హనుమంత్‌రెడ్డి, దఫం సాయిలు, పీఏసీఎస్ చైర్మన్ నారాయణ, కృష్ణ, బలరాం, సుందు నర్సయ్య, విజయ్‌గౌడ్, ఉన్నారు.

ఛత్రపతి వారసులం కావాలి



మాట్లాడుతున్న అప్పాల ప్రసాద్‌జీ



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మోర్తాడ్: ప్రతి హిందువు ఛత్రపతి శివాజీ వారసులం కావాలని సామాజిక సమరసతా వేదిక కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ పిలుపునిచ్చారు. దొన్కల్‌లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు కలిసి ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని సోమవారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ జీవితం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఛత్రపతి వారసులుగా అందరూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు.

పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి



భీమ్‌గల్: రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతులకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. పట్టణంలో సోమవారం డివిజన్ కార్యదర్శి పిట్ల కారల్‌మార్క్స్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భూమయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంతో పాటు రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు సాయిరెడ్డి, కృష్ణగౌడ్, గులాబ్ హుస్సేన్, దేవదాస్, షావుకారి, లింబాద్రి, జాకీర్, గంగారాం, ధర్మపురి, మల్కి సంజీవ్, గంగన్న పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం



సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



సుదర్శన్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

నిజామాబాద్ రూరల్/నిజామాబాద్‌అర్బన్/డిచ్‌పల్లి: రాష్ట్రంలోని నూతన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్నదాతలకు న్యాయం చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తెలిపారు. బోధన్ ఎమ్మెల్యే గెలుపొంది, సోమవారం ఆయన మొదటిసారిగా జిల్లాకు విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన రూరల్ మండలంలోని మాధవనగర్ సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పథకాలపై, ప్రాజెక్టులపై దర్యాప్తు చేపడుతామన్నారు. అంతకుముందు ఆలయ ఈవో శ్రీరాం రవిందర్, పూజారులు ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డికి, భూపతిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సుదర్శన్‌రెడ్డిని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సన్మానించారు. అలాగే ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. డిచ్‌పల్లిలో సుదర్శన్‌రెడ్డికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్, నాయకులు మానాల మోహన్ రెడ్డి, తాహర్‌బిన్ హుందాన్, నరాల రత్నకర్, కేశవేణు, ముప్ప గంగారెడ్డి, అమృతాపూర్ గంగాధర్, శేఖర్‌గౌడ్, ధర్మపురి సంజయ్, మునిపల్లి సాయరెడ్డి, నిఖిల్‌రెడ్డి, సాయికిరణ్, శివ, యాదగిరి, సీహెచ్‌నర్సయ్య, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



ఆర్మూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్‌టౌన్: బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిపై బీఆర్ఎస్ దళిత ప్రజాప్రతినిధులు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు శివకుమార్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు నల్ల రాజారాం, అందాపూర్ రాజేష్ అన్నారు. ఈమేరకు సోమవారం పట్టణంలో అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, ఇంకా ఎవరైనాగాని అవినీతి అక్రమాలకు పాల్పడినట్లయితే కచ్చితంగా వారికి చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

- వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని దేవీపట్నం గ్రామంలో సోమవారం హనుమాన్ పంచాయతన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. బాలయోగి రాములు మహారాజు యంత్ర ప్రతిష్ఠాపన చేసి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు రామకోటి నోటు పుస్తకాలు అందజేశారు. భక్తులు మంగి రాములు మహారాజుకు పాదపూజ చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

- ఘనంగా మల్లన్న స్వామి కల్యాణోత్సవం

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో వీడీసీ ఆధ్వర్యంలో కండెరాయుడు మల్లన్నస్వామి కల్యాణోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వంచారు. ఈసందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. వీడీసీ అధ్యక్షుడు నలిమెల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆలయంలో ఈనెల 31న మొదటి జాతర, జనవరి 7న రెండో జాతర నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

- ఆదిమల్లన్న గుట్టకు చేరిన రథం

వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామంలో ఆదిమల్లన్న స్వామి జాతరలో భాగంగా సోమవారం రాత్రి రథాన్ని గ్రామం నుంచి ఆదిమల్లన్న గుట్టకు తీసుకెళ్లారు. ఈసందర్భంగా పూల తొట్టెలతో రథాన్ని అందంగా అలంకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం జాతర, రథోత్సవం నిర్వహించనున్నట్లు వీడీసీ ప్రతినిధులు తెలిపారు.



తెయూ సమస్యలు పరిష్కరించాలి



తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

- పరిపాలనా భవనాన్ని ముట్టడించిన పీడీఎస్‌యూ నాయకులు
- రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేసిన ఏబీవీపీ ప్రతినిధులు



తెయూ పరిపాలనా భవనం వద్ద ధర్నా నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో క్రీడా సమస్యలను పరిష్కరించాలని వర్సిటీ పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు పరిపాలనా భవనం ముట్టడించి, రిజిస్ట్రార్ ఛాంబర్ వద్ద దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు ఆకాష్, రవీందర్, అక్షయ్ మాట్లాడుతూ.. వర్సిటీలో క్రీడాపోటీలు నిర్వహించడం లేదని, విద్యార్థులను జాతీయ స్థాయి పోటీలకు తీసుకెళ్లడం లేదని ఆరోపించారు. అలాగే క్యాంపస్ క్రీడామైదానం చదును చేసి ఆటలకు అనుకూలంగా ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు మోహిత్, యశ్వంత్, రామకృష్ణ, హన్మాండ్లు, సాయికృష్ణ, మణికంఠ, గంగూలీ, రాము, అశ్విత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం నిర్మించాలి..

యూనివర్సిటీలో ఉన్న క్రీడా సమస్యలను పరిష్కరించాలని, ఇండోర్ స్టేడియం నిర్మించాలని కోరుతూ సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ మాట్లాడుతూ.. వర్సిటీలో స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ చాలా దారుణ పరిస్థితిలో ఉందన్నారు. క్యాంపస్ గ్రౌండ్‌ని బాగు చేయాలని, క్రీడా సామగ్రి, స్పోర్ట్స్ కిట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. నాయకులు నాగరాజు, నాయకులు ప్రమోద్, సాయికుమార్, వినోద్, సంతోష్, మణి, ప్రసాద్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యేకు వినతి..

డిచ్‌పల్లి: తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ నాయకులు కోరారు. ఈమేరకు వారు సోమవారం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నాయకులు మాట్లాడుతూ.. వర్సిటీలో నూతనంగా వసతి గృహాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్సిటీ రెగ్యులర్ వీసీని నియమించాలని, హెల్త్ సెంటర్‌లో వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. వర్సిటీలో క్రీడల అభివృద్ధి కోసం స్టేడియం, ఆడిటోరియం నిర్మాణానికి కృషి చేయాలని విన్నవించారు.



రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మగ్గిడి గ్రామానికి చెందిన సుంకరి అమూల్య, తొడిశెట్టి సంజన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ మధు సోమవారం తెలిపారు. తమిళనాడు రాష్ట్రం తిరువళ్లవార్‌లో ఈ నెల 24నుంచి నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. అమూల్య సుద్దపల్లి సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా, సంజన దాస్‌నగర్ జ్యోతిరావు బాపులే కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, సర్పంచులు అభినందించారు.

బాలకవి సమ్మేళనం



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి విజయ్ హైస్కూల్‌లో సోమవారం బాలకవి సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 3,4,5 తరగతుల విద్యార్థులకు 'పువ్వు', 6,7 తరగతుల విద్యా ర్థులకు 'శిలలు లేదా శిల్పం' అనే అంశాలపై కవితలు రాయించారు. విద్యార్థుల్లో సాహిత్య సృజనాత్మకతను వెలికి తీయాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం బాలకవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం కవితా దివాకర్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 - చే లాంగ్‌లీవ్(తెలుగు)-12.50
జోరుగా హుషారుగా (తెలుగు)- 3.40, 6.40
కలశ(తెలుగు)- 9.50

స్క్రీన్-2 - హాయ్ నాన్న (తెలుగు)- 12.00, 03.15, 6.30, 09.45

స్క్రీన్-3 - తికమక తండా (తెలుగు)- 12.15, హాయ్ నాన్న - 2.45
ఎక్స్‌ట్రా ఆర్డినరీ మెన్ -06.00
పిండం (తెలుగు) - 09.20

స్క్రీన్-4 - యానిమల్(తెలుగు)- 10.00, 2.00 6.00, 9.00

ఇరిగేషన్ స్థలాన్ని కాపాడాలి

నవీపేట: మండల కేంద్రంలోని బాసర రహదారి పక్కన గల ఇరిగేషన్ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని, స్థలాన్ని కాపాడాలని వార్డు సభ్యురాలు శోభ సోమవారం ప్రజావాణిలో విన్నవించారు. గతంలో పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించలేదని పేర్కొన్నారు. లక్షల విలువైన ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని కోరారు.

నేడు వేల్పూర్ మండల సమావేశం

వేల్పూర్: మండలకేంద్రంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బీమ జమున అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు ఉదయం 11 గంటలకు సమావేశానికి హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

కల్తీ కల్లును నిషేధించాలి

సుభాష్‌నగర్: జిల్లాకేంద్రంలో కొనసాగుతున్న కల్తీ కల్లును నిషేధించాలని ఆలిండియా జైహింద్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహాచారి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నర్సింహాచారి మాట్లాడుతూ.. కల్తీకల్లు తాగిన ప్రజలు రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.